అభివృద్ధికి చిరునామా జగనన్న పాలన



గోవర్ధనగిరిలో సీసీ రోడ్ల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి(కృష్ణగిరి): విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామ పాలనా వ్యవస్థలలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన పాలన, సౌకర్యాలు కల్పిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కొనియాడారు. ఆమె సోమవారం ఉదయం వెల్దుర్తి మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో రూ.23.91 లక్షలతో నిర్మించిన ఆర్బీకే నూతన భవనాన్ని ప్రారంభించారు. సాయంత్రం గోవర్ధనగిరి గ్రామంలో రూ.20.80 లక్షలతో నిర్మించిన నూతన హెల్త్ క్లినిక్ నూతన భవనాన్ని, గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఆయా అభివృద్ధి పనుల శిలా ఫలకాలు ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ సమాజ సమానత్వం, కుటుంబ ఆర్థిక అభివృద్ధి ఓ వైపు చేపడుతూనే ప్రతి గ్రామంలో సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌లు ఇతరత్రా నిర్మించి, ఉద్యోగులను నియమించి గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ప్రజల ఇంటి ముంగిటకు పాలన తెచ్చిన ఏకైక ప్రభుత్వం తమదన్నారు. గ్రామగ్రామాన, ఇంటింటా, గడప గడపన తిరుగుతూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం చూపుతూ, వీధివీధినా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల ఆలయాల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చిన ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జ్ సమీర్‌కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సుంకన్న, పుల్లగుమ్మి ఎంపీటీసీ నాగార్జున రెడ్డి, సర్పంచులు వెంకటేశ్వరమ్మ, ఎల్లరాముడు, ఎంపీడీఓ శ్రీనివాసరావ్, పీఆర్ డీఈ శేషయ్య, ఏఈ సురేంద్రనాథ్ రెడ్డి, ఏఓ అక్బర్ బాష, వైద్యాధికారులు, ఆరోగ్య, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా పైపులైన్ పనులు



మద్దికెరలో పైపులైన్ వేస్తున్న దృశ్యం

మద్దికెర: స్థానిక సాయినగర్‌లో ఇంటింటికీ కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు పైపులైన్ ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాలనీలో ఎన్నో ఏళ్లుగా నీటి సమస్య ఉండడంతో శాశ్వత పరిష్కారం చూపే విధంగా జల్‌జీవన్ మిషన్ పథకం కింద పైపులైన్ ఏర్పాటు చేస్తున్నారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులు సూచించడంతో సంబంధిత వ్యక్తులు పనులు వేగవంతం చేశారు. పైపులైన్ పూర్తయితే కాలనీకి నీటి సమస్య పూర్తిగా తీరిపోయినట్టేనని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

క్లుప్తంగా

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ దశరథరామయ్య

నందవరం: జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీఓ దశరథ రామయ్య ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో జనవరి–15 నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం బీఎల్ దశలో 158, ఎల్ఎల్ దశలో 4, ఆర్ఎల్ లెవల్‌లో 40,ఆర్సీ దశలో 4గృహాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నామన్నారు. ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

నందవరం: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించాలని తహసీల్దార్ నిత్యానందరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సూపర్‌వైజర్లు ఓటర్ల దరఖాస్తు ఫారాలు–6, 7, 8లను పరిశీలించారు. ఫారం–6కు సంబంధించి 526 దరఖాస్తులు, ఫారం–7కి 420, ఫారం–8కి 174 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. దరఖాస్తులను బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన చేశారని వివరించారు. అలాగే మండల స్థాయిలో ఎన్నికల సూపర్‌వైజర్లు పరిశీలన చేపట్టారని వివరించారు. తప్పుల్లేని ఓటరు జాబితాను తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. డీటీ రఘువీర, ఎన్నికల సూపర్‌వైజర్లు ఎంఈఓలు సుదర్శన్‌రెడ్డి, రఘునాథ్, వైకేపీ ఏపీఎం చిన్నవీరన్న తదితరులు పాల్గొన్నారు.

1750 మంది క్రీడాకారుల పేర్ల నమోదు

చిప్పగిరి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి మండలంలో 1750 మంది క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు ఎంపిడిఓ సివి కొండయ్య తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ క్రీడల పోటి ఈ నెల 26 న ప్రారంభ మవుతాయని అన్నారు.మండలంలోని 9 గ్రామ సచివాలయ పరిదిలో ఈ క్రీడలు నిర్వహిస్తునట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపిక

గోనెగండ్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కె.విజయకుమార్ రూపొందించిన నమూనా ప్రాజెక్టు రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైనట్లు హెచ్‌ఎం నాగభూషణం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన కర్నూలులో జరిగిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో ఆయన ప్రదర్శించిన ప్రాజెక్టు ప్రథమ స్థానం పొందినట్లు వివరించారు. విజయకుమార్ తయారుచేసిన బోధనోపకరణాలు వినుత్నంగా, విద్యార్థులు సైన్స్ అంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా ఉన్నాయని, రాష్ట్రస్థాయిలో కూడా విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం విజయకుమార్‌ను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

హాలహర్వి: మండలంలోని గూళ్యం జెడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని కె.పల్లవి రూపొందించిన ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టం నమూనా ప్రాజెక్టు వ్యక్తిగత విభాగంలో విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం గోపి తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక పాఠశాలలో విద్యార్థినిని తోటి ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు.

కోలుకోలేక యువకుడి మృతి

కృష్ణగిరి: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ కోలుకోలేక ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల మేరకు.. కృష్ణగిరికి చెందిన ఈడిగ మదన్‌మోహన్ గౌడ్ (23) తన పెద్దనాన్న కుమారుడి పెళ్లి కావడంతో శుభలేఖలను పంచేందుకు ఈడిగ నరేంద్రగౌడ్‌తో కలిసి ఈ నెల 6వ తేదీ బైక్‌పై వెళ్లారు. బంధువులకు ఆహ్వానం అందించి వెల్దుర్తి నుంచి కృష్ణగిరి వస్తున్నారు. మార్గమధ్యంలో రహదారిపైకి హఠాత్తుగా జింకలు రావడంతో తప్పించేక్రమంలో బైక్ అదుపుతప్పి కింద పడిపోయారు. ప్రమాదంలో మదన్‌మోహన్‌గౌడ్‌కు తీవ్రగాయాలు కావడంతో వెంటనే 108లో వెల్దుర్తికి ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని తండ్రి నరసింహులుగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఘనంగా షష్టి మహోత్సవాలు





ఆస్పరిలో పూజలందుకుంటున్న సుబ్రమణ్యేశ్వర స్వామి, మద్దికెరలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఆస్పరి: ఆస్పరిలోని ఆంజనేయ స్వామి ఆలయం, రామతీర్థంలో వెలిసిన సుబ్రమణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వాహకులు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వేదపండితులు మల్లికార్జున శర్మ గంగపూజ, అభిషేకం, సుబ్రమణ్యేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి మూలమంత్ర హవనం, జయాదిహోమం, లక్ష్మీగణపతి హోమం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి, మంగళహారతులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.

మద్దికెర: స్థానిక సుబ్రమణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర ఉత్సవ మూర్తులను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూర్ణాహుతి, విశేషపూజలు, హోమాలు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ప్రభోత్సవ ఊరేగింపు వైభవంగా జరిగింది.పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పత్తికొండ ఆర్డీఓ వరలక్ష్మి, తహసీల్దార్ నాగభూషణం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు స్వామి వారి జ్ఞాపికను అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

వైభవంగా గ్రామోత్సవం



మెలగవల్లిలో చెన్నకేశవ స్వామిని ఊరేగిస్తున్న భక్తులు

ఆలూరు రూరల్: మొలగవల్లి గ్రామంలో కొలువైన చెన్నకేశవ స్వామి గ్రామోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. చెన్నకేశవ స్వామి, లక్ష్మీ సమేత భూదేవిలను గ్రామస్తుల సమక్షంలో హనుమద్వాహనం, అశ్వవాహనం, గరుడ వాహనంపై ఉంచి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. అంతకుముందు గ్రామస్తులు సంప్రదాయం ప్రకారం ఇరువర్గాలుగా విడిపోయి సజ్జలతో తయారు చేసిన కుడుములను ఒకరిపై ఒకరు విసురుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ఎస్ఐ ఓబులేసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

చీరల పంపిణీ

నందవరం: మండల పరిధిలోని ముగతి గ్రామంలో ముందస్తు క్రిస్మస్ వేడుకల సందర్భంగా పేద వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సోమవారం గ్రామంలోని ఎం.బీ సియోన్ ప్రార్థన మందిరంలో పాస్టర్ రెవరెండ్ అబ్రహం యోహాను, సంఘ సెక్రటరీ సంగటి బాబు ఆధ్వర్యంలో సంఘ పెద్దల సహకారంతో 50 మంది వితంతు మహిళలకు చీర, జాకెట్లు అందజేశారు.

మెరుగైన వైద్యం అందించండి



రికార్డులను పరిశీలిస్తున్న సాయిబాబా

గోనెగండ్ల: ఆస్పత్రికి వచ్చిన రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా సూచించారు. సోమవారం ఆయన గోనెగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మెడికల్ ల్యాబ్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి రక్త పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి తగు చికిత్స అందించాలన్నారు. అలాగే డెంగ్యూ లక్షణాలు ఉన్న వారికీ ఎన్ఎస్ఎల్ డెంగ్యూ కిట్టు ద్వారా పరీక్ష చేసి డాక్టర్ ద్వారా చికిత్స అందేటట్లు చూడాలని ల్యాబ్ టెక్నీషియన్‌కు సూచించారు. ల్యాబ్ టెక్నిషియన్ సుధాకర్, ఎంపీహెచ్ఈఓలు హనుమంతు, రంగస్వామి, పరమేష్ ఉన్నారు.

వాటర్‌ట్యాంకు నిర్మాణంలో నాణ్యత తప్పనిసరి



పనులను పరిశీలిస్తున్న ఏఈ, జెడ్పీటీసీ

మద్దికెర: ట్యాంకు నిర్మాణ పనుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత పాటించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్ ఆదేశించారు. సోమవారం మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం గ్రామాల్లో జరుగుతున్న ట్యాంకు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఏఈతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, పంచాయతీ సలహాదారు ఆంజనేయులు, తాలూరు వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

వేగంగా సచివాలయ నిర్మాణం



చురుగ్గా సాగుతున్న సచివాలయ నిర్మాణ పనులు

చిప్పగిరి: మండలంలోని రామదుర్గం గ్రామంలో రూ.39 లక్షలతో చేపట్టిన గ్రామ సచివాలయం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీ భవనమైన ఒకే గదిలో 12 శాఖలకు సంబంధించిన సచివాలయ సిబ్బంది అసౌకర్యాల మధ్యన విధులు నిర్వర్తిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూతన భవన నిర్మాణం పూర్తయితే సిబ్బందికి సకల సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుండడంతో సిబ్బంది, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పశువుల దాణా పంపిణీ



నాగలదిన్నెలో పాడి రైతులకు దాణా అందజేస్తున్న డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి

నందవరం: పాడి రైతులు పశువుల దాణాను సద్వినియోగం చేసుకుని, పాల ఉత్పత్తి పెంచాలని డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని నాగలదిన్నె, చిన్నకొత్తిలి, పెద్దకొత్తిలి గ్రామాలలోని పాడి రైతులకు రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డీఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పశువుల దాణాను మండల పశువైద్యుడు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంతో పాటు రైతులు పాడి పోషణలో రాణించాలన్నారు. ప్రస్తుతం పశువులకు వ్యాధులు సంక్రమించడం వల్ల పాల దిగుబడి తగ్గిపోతుందన్నారు. పశువులకు దాణా పెట్టడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని వివరించారు. అలాగే గొర్రెలు, మేకలు, పొట్టేళ్లకు దాణా అందించడం వల్ల మాంసకృతులు పెరుగుతాయన్నారు. పాడి రైతులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, పశువులకు టీకాలు వేయించాలన్నారు. దాణాను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రిలయన్స్, ఆర్డీఫ్ సంస్థ కార్యకర్త ఉసేని, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మప్ప, రంగారెడ్డి, ఏపీసీఎస్ఎఫ్ శ్రీనివాసులు, పెద్ద రామాంజనేయులు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ విజేత ప్యాపిలి

ఆలూరు రూరల్: మండలంలోని మొలగవల్లి గ్రామంలో చెన్నకేశవ స్వామి రోథోత్సవం పురస్కరించుకొని రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం సాయంత్రం ముగిశాయి. విజేతగా నిలిచిన ప్యాపిలి జట్టుకు మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో రూ.51 వేలు, రెండోస్థానంలో నిలిచిన మొలగవల్లి చెన్నకేశవ స్వామి జట్టుకు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ సహకారంతో రూ.25 వేలు, మూడో స్థానంలో నిలిచిన ప్యాపిలి–బీ జట్టుకు మొలగవల్లి వైఎస్సార్‌సీపీ నాయకుడు తిక్కన్న, నాలుగవ బహుమతి కింద అనంతపురం జట్టుకు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు లోకేష్ సహకారంతో రూ.5 వేలు నగదు బహుమతులు అందజేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న ఈరన్న, ఆలయ కమిటీ నిర్వాహకులు కిష్టప్ప, వైస్ ఎంపీపీ–1 శ్రీరాములు, తిక్కన్న, లక్ష్మిరెడ్డి, హరేరాం గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్

పత్తికొండ రూరల్: పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు చేస్తామని సేవాదళ్ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పోచిమిరెడ్డి మురళీధర్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం పత్తికొండలోని మద్దిగేరిలో గడప గడపకూ సేవాదళ్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీరు, మహిళల జీవనోపాధికి ఉచిత టైలరింగ్ శిక్షణ, కుట్టుమిషన్ల పంపిణీ, నిరుద్యోగ యువతకు పోలీసు, టెట్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు సేవాదళ్ కుటుంబ సభ్యుల ఇంటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నామన్నారు. ఎంపీటీసీలు అనిత, సరోజ, వార్డు మెంబర్లు బోడా సావిత్రి, లైట్ నాగరాజు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

స్థానిక పాతపేటలో నివాసం ఉంటున్న టైలర్ కరీం (68) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.మురళీధర్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

వాల్మీకుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న వాల్మీకి పోరాట సమితి నాయకులు

ఆలూరు: వాల్మీకి కులస్తుల రిజర్వేషన్ల విషయంలో ప్రాంతీయ వ్యత్యాసాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొలగించాలని వాల్మీకి హక్కుల పోరాట సమితి నాయకుడు క్రాంతినాయుడు, యువజన వాల్మీకి సంఘం అధ్యక్షుడు అర్జున్ డిమాండ్ చేశారు. ఆలూరులోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో సోమవారం వారు మాట్లాడుతూ.. ఒకే రాష్ట్రంలో వాల్మీకి కులస్తులు ఏజెన్సీ ప్రాంతాలలో ఎస్టీలుగా కొనసాగుతురని, ఇతర ప్రాంతాల్లో బీసీలుగా కొనసాగుతున్నారని తెలిపారు. ఈ వ్యత్యాసాలను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యలను నెరవేర్చిన పార్టీలకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలలో వాల్మీకులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వాల్మీకి సంఘం సీనియర్ నాయకుడు రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, లక్ష్మన్న శివయ్య, సూరి తదితరులు ఉన్నారు.

మాళమల్లేశ్వర స్వామి జయంతి పూజలు



దేవరగట్టులో మాళ మల్లేశ్వరస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

హొళగుంద: రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన దేవరగట్టులో సోమవారం మాళ మల్లేశ్వరస్వామి జయంతి (ఉద్భవించిన రోజు) పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ పూజారులు మూల విరాట్‌లకు సుప్రభాతసేవ, పూల అలంకరణ, మహా రుద్రాభిషేకం, బండరార్చన, కుంకుమార్చన, మహామంగళహారతి, నైవేద్య సమర్పణ, ఇతర ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు నెరణికి, నెరణికి తండా, కొత్తపేట గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఏటా కార్తీక అమావాస్య తర్వాత ఐదు రోజులకు స్వామివారి జయంతి కార్యక్రమం శాస్త్రోక్తంగ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఆస్పరి మఠంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ విభాగాల్లో చోటు

పత్తికొండ టౌన్: వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ విభాగాల్లో పత్తికొండ నియోజకవర్గం నుంచి పలువురికి పదవులు కేటాయిస్తూ పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నియామకాలపై స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ సెల్
- జిల్లా అధ్యక్షుడు – జి.సోమశేఖర్
- ప్రధాన కార్యదర్శి – పి.శ్రీరాములు
- కార్యదర్శి – జె.లక్ష్మిదేవి
- కార్యదర్శి – కె.గంగాధర్
- సహాయ కార్యదర్శి – జె.నౌనేపాటి
- సహాయ కార్యదర్శి – వి.శాంతన్న

ఎస్సీ సెల్
- ప్రధాన కార్యదర్శి – డి.అగస్టీన్
- కార్యదర్శి – ఎస్.పురుషోత్తం
- కార్యదర్శి – ఎల్.నెట్లేకల్లు
- సహాయ కార్యదర్శి – జి.ఆంజనేయులు
- సహాయ కార్యదర్శి – హెచ్.మద్దిలేటి

ఎస్టీ సెల్
- జిల్లా అధ్యక్షుడు – ఎస్.భాస్కర్‌నాయక్
- ప్రధాన కార్యదర్శి – నారాయణ నాయక్
- కార్యదర్శి – భీమా నాయక్
- కార్యదర్శి – చిన్న కృష్ణానాయక్
- సహాయ కార్యదర్శి – ఎస్.రమేశ్ నాయక్
- సహాయ కార్యదర్శి – వై.రమేశ్ నాయక్

క్రిస్టియన్ సెల్ జిల్లా కమిటీ
- ప్రధాన కార్యదర్శి – ఎస్.భరత్
- కార్యదర్శి – ఎస్. వెంకటరమణ బాబు
- కార్యదర్శి – జనార్ధన్
- సహాయ కార్యదర్శి – బి.రాజు
- సహాయ కార్యదర్శి – పి.భాస్కర్

మైనార్టీ సెల్
- ప్రధాన కార్యదర్శి – అక్బర్ ఖాజావలి
- కార్యదర్శి – కరువాల హుసేన్
- కార్యదర్శి – కమాల్
- సహాయ కార్యదర్శి – హుసేన్‌బాషా
- సహాయ కార్యదర్శి – లాల్‌సాహెబ్

యువజన విభాగం
- జిల్లా ఉపాధ్యక్షుడు – అమర్‌నాథ్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శి – హరీశ్‌రెడ్డి
- కార్యదర్శి – లక్ష్మికాంతరెడ్డి
- కార్యదర్శి – ఎంఎస్.మధు
- సహాయ కార్యదర్శి – విష్ణువర్ధన్ కుమార్
- సహాయ కార్యదర్శి – అశోక్‌రెడ్డి

రైతు సంఘం
- జిల్లా ఉపాధ్యక్షుడు – గంపల వెంకటేశ్వర్లు
- ప్రధాన కార్యదర్శి – గాంధీరెడ్డి
- కార్యదర్శి – లక్ష్మికాంతరెడ్డి
- కార్యదర్శి – లక్ష్మణస్వామి
- సహాయ కార్యదర్శి – నరసింహులు
- సహాయ కార్యదర్శి – వెంకటేశ్వర్లు

జిల్లా ప్రచార విభాగం
- ప్రధాన కార్యదర్శి – లలితా రామచంద్రయ్య
- కార్యదర్శి – రోశిరెడ్డి
- కార్యదర్శి – పల్లె ప్రతాప్‌రెడ్డి
- సహాయ కార్యదర్శి – రవికుమార్ నాయుడు
- సహాయ కార్యదర్శి – సీతారామయ్య

జిల్లా వైఎస్సార్ సేవాదళ్ కమిటీ
- ప్రధాన కార్యదర్శి – తుగ్గలి మోహన్‌రెడ్డి
- కార్యదర్శి – శ్రీరామ్‌రెడ్డి
- కార్యదర్శి – బురుజుల భరత్‌రెడ్డి
- సహాయ కార్యదర్శి – శేఖర్
- సహాయ కార్యదర్శి – సుధాకర్‌రెడ్డి

విద్యార్థి విభాగం
- ప్రధాన కార్యదర్శి – ఇమ్రాన్
- కార్యదర్శి – ప్రేమ్‌కుమార్
- కార్యదర్శి – హఫీజ్
- సహాయ కార్యదర్శి – అజిత్‌కుమార్
- సహాయకార్యదర్శి – అనిల్

మహిళా విభాగం
- ప్రధానకార్యదర్శి– రాములమ్మ, కార్యదర్శి– భారతి
- కార్యదర్శి – విజయలక్ష్మి
- సహాయ కార్యదర్శి – లక్ష్మీదేవి
- సహాయ కార్యదర్శి –ఉషారాణి

ఆరోగ్యశ్రీ పరిధి పెంపుపై హర్షం



ఆరోగ్యశ్రీపై సీఎం వైఎస్ జగన్ ప్రసంగాన్ని టీవీలో తిలకిస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

హాలహర్వి: ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింతగా విస్తరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం చేసిన ప్రసంగాన్ని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో అధికారులు, పార్టీ నాయకులు టీవీ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగప్ప, ఎంపీడీఓ ఆంతోనీ, ఏఓ శివశంకర్, ఈఓపీఆర్డీ మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భీమప్పచౌదరి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎంత ఖరీదైన వైద్యమైనా ప్రజలందరికీ ఉచితంగా అందాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఇకపై ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందవచ్చని వివరించారు. వైద్య రంగంలో సంస్కరణలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



ఫజుల్ రహిమాన్ (ఫైల్)

హొళగుంద: మండల కేంద్రంలో నివాసం ఉంటున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు, హొళగుంద సచివాలయం–2 కన్వీనర్ ఫజుల్ రహిమాన్ (53) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఫజుల్ ఇంటివద్ద ఉండగా ఉన్నట్టుండి గుండెపోటుకు గురై కుప్పకూలిపోవడంతో కుటుంబసభ్యులు హొళగుంద ఆస్పత్రి, ఆ తర్వాత ఆలూరు హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకుని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్, మండల కన్వీనర్ షఫివుల్లా తదితరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

ఉపాధి పనుల్లో అక్రమాలకు తావివ్వొద్దు



మాట్లాడుతున్న జిల్లా విజిలెన్స్ అధికారి భాస్కర్

వెల్దుర్తి(కృష్ణగిరి): అవినీతి, అక్రమాలకు తావివ్వకుండా కూలీలకు మెరుగైన వేతనాలందేలా ఉపాధి పనులు చేపట్టాలని జిల్లా విజిలెన్స్ అధికారి భాస్కర్ సూచించారు. ఆయన సోమవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. సోషల్ ఆడిట్‌లో వెలుగుచూసిన, తిరిగి చేయదగ్గ పనులు, జరిమానాలపై సమీక్షించారు. ఆయా పనులు త్వరగా పూర్తి చేయాలని, రికవరీలు వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. పనులు చేపడుతున్న సందర్భంగా తీసుకోవాల్సిన కొలతలు, సాంకేతిక చర్యలపై అవగాహన కల్పించారు. వెల్దుర్తి ఏపీఓ రాజునాయక్, కృష్ణగిరి ఇన్‌చార్జ్ ఈసీ చెన్నకేశవ, టీఏ శేషిరెడ్డి, ఆయా మండలాల టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.